అలనాటి

బాపు

బొమ్మలతో

ఆనాటి ఆహ్లాదకర కథలు

(1957 - 1968) :: రెండు సంకలనాలు

సరికొత్త బాపు ముఖచిత్రాలతో

1/4 డెమీ సైజులో

ఉజ్జ్వలింపుగా ఒక్కో సంకలనం : 450 పేజీలు

**2016 విడుదల :: పూర్తి వివరాలు త్వరలో...!**

వాహిని బుక్స్

"యల్లపాటివారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P - (రంగనగర సుందరయ్య వద్దర)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044
Phone : 040 - 2707 1500

# 'రచన' రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిస్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 16
సంచిక : 4
జూలై : 2016

# రచన ఇంటింటి పత్రిక

290

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం :: మధుమంజరి :: చిత్రకారుడు : బాపు (కవిత-మాసపత్రిక : ఏప్రిల్-మే, 1966)



చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



**సంపాదకీయం.....** 5

## 'బాపు స్మరణీయం'

పేజీలు : 92 – 98

## సీరియల్ రచనలు

హలో... లక్షణా! – వసుంధర 11
అనూహ్య పెళ్ళి – సలీం 39
సిగ్గుమాలినవాడు – క్రొవ్విడి లక్ష్మన్న 78

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 290
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 56
మనలో మనిషి :: అల్లం శేషగిరిరావు
– కవన శర్మ 89

## కథలు

పాఠం – యెన్నం ఉపేందర్ 25
నా కోసమె నే ప్రవచించునదీ
– జొన్నలగడ్డ రామలక్ష్మి 28
కథాపీఠం కథ ... సాయం సంధ్య
– స్వాతి శ్రీపాద 35
కథాపీఠం కథ ... జడగంటల సవ్వడులు
– దర్భా లక్ష్మీ అన్నపూర్ణ 48
అనగనగా ఒక మంచి కథ ...
కాపరి దేవనా!
– డా॥ కొర్రపాటి గంగాధరరావు 62
కళాహృదయం! – ఉప్పునూతుల నరసింహారెడ్డి 67
వినాశాయాచ దుష్కృతాం – కల్లూరి శ్యామల 70
ఆనాటి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథ • అలనాటి బాపు బొమ్మతో...
మారిన మనిషి – కాశీభట్ల బ్రహ్మానందం 92


**వచ్చే సంచికలో కథకులు ..........**

**శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ కాదు) తదితరులు**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

'యువ' (1960), 'జ్యోతి' (1963) మాస పత్రికలు ప్రారంభమైన తర్వాత నుంచీ అనేకానేక మాస పత్రికలు ఒక వెల్లువలా పుట్టుకొచ్చి తెలుగు వారిని ఉక్కిరి బిక్కిరి చేసేయి.

ఎవరైనా కొత్త పత్రిక పెట్టాలనే ఆలోచన చేయంగానే మొదట చేసే పని బాపుగారిని ముఖచిత్రం వేసిపెట్టమని కోరడం. కొత్తగా పత్రిక పెడుతున్నవారికి ప్రోత్సాహకంగా చిత్రరచన చేసి ఇచ్చేవారాయన.

తద్వారా ఆ పత్రిక వారికి ఎల్లకాలం వాడుకోదగిన పత్రిక 'లోగో' బోనస్‌గా లభించేది కూడానూ!

అలా ప్రారంభమైన మాస పత్రికలలో 'కవిత' (సాహిత్య మాస పత్రిక) కూడా ఒకటి. మేనేజింగ్ ఎడిటర్‌గా ఎం.వి. రమణారెడ్డి ; ఎడిటర్‌గా ఎ. విజయభాస్కరరెడ్డి ; సంపాదక వర్గంలో గాడేపల్లి కుక్కుటేశ్వరరావు, కేతు బుచ్చిరెడ్డి, కె. వాసుదేవరావు, బి. హనుమారెడ్డి ఉండగా ఓనర్ అవుతు రామిరెడ్డి. అతి సామాన్యమైన అచ్చు పనులు లభ్యమయ్యే, ప్రచురణ స్థలమైన, గుంటూరు నుంచే వెలువడిందీ పత్రిక.

ప్రారంభ సంచిక 1966 ఉగాది(మార్చి)లో పత్రిక పేరుకి వన్నె తేవాలని శ్రీశ్రీ కవిత కూడా ప్రచురించారు. కానీ రెండవ సంచికనే ఏప్రిల్–మే సంచికగా వెలువరించారు. ఆ తర్వాత మరో సంచిక మాత్రమే వచ్చింది. అంతే!

ఇలా పుట్టి అలా కనుమరుగయిన ఇలాంటి మాస పత్రికలు అనేకం. వాటి వివరాలు వివరంగా మరోసారి!

'రచన' ప్రారంభమయ్యేనాటికి (1991) వాటి సంఖ్య 200కి పైబడినా ఆనాటికి మనుగడలో ఉన్నవాటిని లెక్కించ



*చిరుగాలి కెరటాల చెరగాడు మేఘాల*
*దోబూచులాడె, మా దోర వన్నెల కవిత;*
*చిగురు మేసిన పికము, వగరు జూసిన శుకము*
*మధుమాస శోభలో మధురిమలు పలికించె!*
*('కవిత' – సాహిత్య మాసపత్రిక : ఏప్రిల్–మే, 1966)*

డానికి రెండు చేతి వేళ్లు ఎక్కువే!

ఈ కఠోర నిజాన్ని జీర్ణించుకోవడం కష్టమే!

కానీ నిజం నిష్ఠూరంగానే ఉంటుందిగదా!

దాన్నే చరిత్ర అంటుంటాం!

**290**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచన'ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఓ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

290 (జూలై, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం



## అన్వేషిస్తూనే..!

**ఆ**లోచనల కడలి లోతుల్లో
నువ్వుంటావు,
అంతం లేని కలల అంచుల్లో
నిల్చుంటావు.....!!
ప్రతిరోజు నాకు రేపటి కలగా
మిగిలిపోతుంటావు,
రేపు నేడయ్యేలోగా నన్ను మాయ చేసి
గతంలోకి జారిపోతుంటావు...!!
ఎడారిలో ఎండమావివి నువ్వు...
అలుపెరుగని నిత్యాన్వేషిని నేను...!!!

*(నవంబర్, 1998)*


కాపరి దేవా!
డా॥ కొర్రపాటి గంగాధరరావు

# అనగనగా ఒక మంచికథ....

"అమ్మా, అమ్మా! ఆ పిల్లవాడికి మళ్లీ ఎక్కువైందమ్మా" అంటూ ఆదుర్దాగా వచ్చి నన్ను లేపింది ఆయా.

నేను ఉలిక్కిపడి లేచాను.

"ఆ పిల్లవాడికి మళ్లీ ఆయాసం ఎక్కువైందమ్మా. మీరు త్వరగా రావాలి"

ఆయా నిజంగానే కంగారు పడుతూంది.

అవతల గదిలో భగవద్గీత తిరగవేస్తున్న మా శ్రీవారు కంగారుగా బయటకు వచ్చారు.

"వెళ్లిరా, సరళా. మళ్లీ ఓ సారి చూసిరా. అవసరమైతే మళ్లీ ఆక్సిజన్ పెట్టించు" అన్నారు.

ఇద్దరమూ డాక్టర్లం. వారూ, నేను రాత్రి పగలూ శ్రమపడి ఎట్లాగో ఆ ప్రాణాన్ని మూడు రోజుల బట్టీ నిలెబట్టి ఉంచినా రోగి బలం తగ్గలేదు.

ఈ ఆక్సిజన్ ఎంత పెట్టినా లాభం లేదు. మందులన్నీ నీళ్ల పాలేనా?

నిద్దర బద్ధకాన్ని విదిలించేసి, స్టెతస్కోపు భుజాన వేసుకొని బయలుదేరాను. ఇంటికీ, వార్డుకీ వంద గజాల దూరం. బాటరీ లైటు కాళ్ల ముందు వేస్తూ ఆయా నా వెనకనే పరుగెత్తుకు వస్తూంది. అడుగుల వడి కంటె గుండెల వడి హెచ్చిపోతూంది. ఇంటి నుంచి వార్డు వరకూ ఉన్న (మిగతా భాగం పత్రికలో చదవండి) వందగజాలూ నడిచిన కొద్దీ పెరుగుతున్నట్లని పించింది. హాస్పిటల్ మేడ మీద నుంచి పది పన్నెండు కళ్లు చీకటిని చీల్చుకుంటూ మా కోసం, మా వంక ఆదుర్దాగా ఎదురు చూస్తున్నాయి.

వరండాలోనూ, మెట్ల మీదా నేను పరుగెత్తానేమో కూడా. కాని, గదిలోకి వెళ్లి చూసేసరికి ఆ పిల్లవాడు దీనంగా, ఆశగా మెడ చాచి నా వంక చూశాడు.

చాచిన మెడ అంతలోనే వేలాడిపోయింది.

ఒక్కసారి బలవంతాన శ్వాస తీశాడు.

బలహీనంగా పూర్తిగా వదిలేశాడు – అంతే!

ఆదుర్దాగా స్టెతస్కోపు అందుకున్నాను.

*ఎంత విన్నా అంతా నిశ్శబ్దం.*

*హృదయ కుహరాలు నిశ్శబ్దం.*

*గది అంతా నిశ్శబ్దం.*

*హాస్పిటల్ భవనం చుట్టూ ఉన్న తోటంతా నిశ్శబ్దం.*

*సకల భువనాలు నిశ్శబ్దం.*

స్టెతస్కోపు చేతిలోంచి జారిపోయింది.

ఆశలన్నీ జారిపోయాయి.

తిరగలేక తిరగలేక ఎట్లాగో వెనక్కు తిరిగాను.

"ఏమంటారు, డాక్టరుగారూ?" అంది పిల్లవాడి పెద్ద మేనత్త. నేనేం చెప్పలేక వరండాలోకి వచ్చేశాను.

చెప్పవలసిన మాటలు నా కళ్ల నీళ్లే చెప్పేశాయి.

గొల్లుమన్నారు తల్లితండ్రులూ, బంధుమిత్రులూ.

ఝల్లుమన్నది నా తల్లి హృదయం.

"ఎందరెందరి ప్రాణాలో రక్షించావు. ఈ చిన్నవాడి గుక్కెడు ప్రాణం దక్కించ లేకపోతావా అని గంపెడంత ఆశతో వచ్చాం, తల్లీ" అంటూ మేనత్త నేలమీద వాలిపోయింది.

"బాబూ! బాబూ! బాబూ!" – మరో మాట రావటం లేదు ఆ తల్లి నోట.

"డాక్టరమ్మగారూ! డాక్టరమ్మగారూ... మా తమ్ముణ్ణేం చేసి పోతున్నారు?" అంటూ కుర్రవాడి అక్క, పదహారేళ్ల పిల్ల, నన్ను వచ్చి కావలించుకుంది కదలనివ్వకుండా.

"వెళుతున్నారా డాక్టరుగారూ, వెళుతున్నారా? మా తమ్ముణ్ణి మా కివ్వకుండా వెళ్లిపోతున్నారా? ఇంత చదువూ, ఇంత విజ్ఞానం, ఇంత పెద్ద ఆసుపత్రీ, ఇంతమంది పనివాళ్లూ ఈ చిన్న ప్రాణాన్ని నిలబెట్టలేకపోయారా, డాక్టరుగారూ?" – వలవలా ఏడుస్తున్న పిల్లను కన్నతండ్రి కన్నీళ్లతోనే వచ్చి అవతలకు తీసుకెళ్లాడు – "తప్పమ్మా, తప్పు. వారు మాత్రం ఏం చేస్తా"రంటూ.

'ఏం చేస్తాను? నేను మాత్రం ఏం చేస్తాను!' అనుకొంటూ ఇంటికి నడిచాను.

'ఈ చిన్న ప్రాణాన్ని కాపాడలేని ఈ విజ్ఞానం ఎందుకు? ఈ డాంబికాలెందుకు? ఎందుకు?'

ఇంటికి నడుస్తూంటే చీకట్లో మరేమీ కళ్లకు కనిపించ లేదు.

ఈ పెద్ద ప్రశ్నే కనిపిస్తూంది.

ఎట్లా వచ్చానో ఏమో... ఇంటికి వచ్చేశాను.

స్టెతస్కోపును అసహ్యంతో అవతల పారేశాను.

అవతల గదిలో వారింకా 'గీత' చదువుతూనే ఉన్నారు.

నన్ను చూసే గ్రహించారేమో... పెదవి విరిచి తల వంచుకున్నారు.

మూడు రోజులుగా ఈ ప్రాణంతో పోరాటం! చేతనయి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




## రచయిత అప్రకటిత సీరియల్ నవల ప్రారంభం

అసలామాటకొస్తే ఇదొక జీవితగాథ. నా జీవితగాథ.

ఇప్పుడు నాకు ఆరోపడి పైబడింది. ఇప్పటివరకూ నా బతుకు బాటలో ఎన్నో ఉపద్రవాలు గడిచాయి; ఎన్నో ఎగుళ్ళూ దిగుళ్ళూ తటస్థం అయ్యాయి. ఎందరో వ్యక్తులు తారసిల్లారు. వాళ్ళలో కొంతమందితో నా జీవితానికి కొన్ని ముళ్ళు పడ్డాయి. కొన్ని ఘట్టాలలో నాకెంతో కనువిప్పయింది. అంచేతే, అహంకారం, స్వార్థం, మమతా, మమకారం మనుషుల మీద ఎలా ప్రభవిస్తాయో, ఈ పరిమిత దశలో, యధాతథంగా సింహావలోకనం చెయ్యగలుగుతున్నాను. గుండె విప్పి చెప్పినప్పుడు, కథావస్తువు సమాదరణీయంగా ఉండకపోదనే ఆశతో ఇది లిఖితంమూ చేస్తు న్నాను.

అరవైయ్యేళ్ళ సంక్షిప్త కథ ఇది!

కథ అంతా చదివి, 'ఇంత సిగ్గుమాలినవాడా ఈ మనిషి!' అని అనుకుంటారేమో!

నైతికంగా ఎప్పుడో పతితుడ్ని అయ్యాను. ఆ పతనం జరిగిన తరువాతే నాకు సంఘంలో స్థానగౌరవాలు లభించాయి.

ప్రస్తుతం, లోకపు దృష్టిలో నేను చాలా మర్యాదస్థుడ్ని. లోకంలో నా వంటి మర్యాదస్థులు చాలామంది ఉన్నారు. గతం తలచుకొని, 'ఎక్కడి వాళ్లం ఎక్కడి దాకా నెగ్గుకు వచ్చేం!' అని గర్వపడతారు వాళ్ళు. వాళ్ళ పేరు చెప్పుకొని వాళ్ళ బంధువులూ, మిత్రులూ, అనుయాయులూ అందరూ అబ్బుర పడుతారు. అదుగో, అలాంటి సందర్భాల్లోనే నాకు సిగ్గుతో ఒళ్ళు చచ్చిపోతుంది. ఇంతవరకూ చేసింది నిర్వాహకంమేనా అనిపిస్తుంది. ఉద్వేగం లోలోపల అణగదొక్కుకోలేను. బాహాటంగా అలమటించడానికి నా అంతస్థు అడ్డుతగులుతుంది. మనసారగా ఏడవడానికి కూడా నోచుకోని నాలాంటి వ్యక్తులూ ఈ ప్రపంచంలో తటస్థిస్తూ ఉంటారన్నమాట. మీ హృదయానికి హత్తుకుపోయేలా చెప్పగలిగితే, నా ఈ కథకి అదే పరమావధి.

అయితే ఇప్పటి నేను అప్పటి నేను మాత్రం కాను.

తలుచుకున్నప్పుడల్లా ఇంకా మొన్ననే జైలు నుంచి విడుదల అయి వచ్చినట్టనిపిస్తుంది. ఏడాదిపాటు అనుభవించాను శ్రీకృష్ణ జన్మస్థానం. దేశాభిమానం వల్లా, గాంధీగారి ఉద్యమం వల్లా కాదు.

ఆర్థికపు ఒత్తిడి!

ఏడాది అయ్యాక, ఉన్నపళంగా అక్కడకు పొమ్మంటే ఏం చెయ్యడానికీ తోచలేదు. జైలులో పెట్టిన్నాడు నా ఒంటిమీద నున్న ముతక చొక్కా, పాత పంచె ఇచ్చేసి, జైలుల్లో నాచేత చేయించుకున్న చాకిరీకి కూలీట, ఓ నాలుగు రాళ్లు నా మొహానపారేసి పొమ్మన్నారు.

కాని ఎక్కడికి పోను?

ఎక్కడ రాజమండ్రి?...ఎక్కడ విజయనగరం?!

వాళ్ళిచ్చిన నాలుగు రాళ్ళలోనూ ఓ రెండు అణాలు పారేసి

రైలు ఎక్కుతానే అనుకోండి.

కాని గమ్యస్థానం?

ఇప్పుడు మళ్లీ నా వూరూ, నా వాళ్లూ అనుకోగలనా?

తీరా వెళితే అక్కడ నన్ను ఆదరించే వాళ్లెవరు?

ఈ ఏడాదీ యిటువంటి సమస్య యెన్నడూ తటస్థపడలేదు. ఉదయాన్నే అయిదో గంటకల్లా లేచి, జైలు కొట్టు కొబ్బరి చీపురుతో తుడుచుకుని, మూలనున్న కుండలో నీళ్లు కొబ్బరి బురికేతో తీసుకొని మొహం కడుక్కునేసరికి యమకింకరులు ప్రత్యక్షం అయ్యేవాళ్లు. ఇంక, అప్పట్నుంచీ, రెండు ఝాములు పొద్దు తిరిగే వరకూ రాళ్ళు పగలకొట్టడంమో, కాంపౌండులో కొబ్బరి మొక్కలకీ, పాదులకీ నీరు పెట్టడంమో, కమ్మరి పనో... ఏదో ఒకటి అలా చేయిస్తూనే ఉండేవారు, ఆ పూటా ఈ పూటా ఇంత గంజి మాత్రం పోసి, తెల్లవారింది మొదలు చీకటి పడే వరకూ ఒంచిన నడుము ఎత్తడానికి వీలులేకపోయేది. మొదటి రోజుల్లో ఎముకలు సున్నం అయిపోయాయి అనిపిం చేది. గంటల తరబడి అలా ఒంగి నీళ్ళు తోడుతూనో, ముంగాళ్ల మీద కూర్చుని కలుపు తీస్తూనో ఎప్పుడైనా ఒకసారి లేచి నిలు చునేసరికి వెన్నుపూస టపటప మనేది. అంతలో మమ్మల్ని అజమాయిషీ చేస్తున్న మనిషి టంగున బుర్ర మీద కొట్టేవాడు, మొట్టికాయ మొట్టినట్టు; లేకపోతే అయిదు వేళ్ళూ తట్టు తేలే టట్టు వీపు మీద చరిచేవాడు. తొలినాడు “అమ్మో” అని ఏడ్చాను.

“అమ్మట్రా, అమ్మ! దొంగనాకొడకా! ఆ ఎదవ పని చేసి నప్పుడు గుర్తుకి రానేదేటమ్మ?” అంటూ, నోటికి వచ్చినట్టూ తిడుతూ చావబాదాడు.

గుడ్లనీరు గక్కుకుంటూ అసహాయతలోనే వాడి వైపు కొరకొరా చూశాను.

“ఏంటీ మింగేత్తావేంటి అలా సూత్తొన్నావ్! సిల్లం గెడతావా? బొంవిక లేరీగల్లు, జాగర్త, రాసికేల్!” అంటూ వాడు మరీ రౌద్రమూర్తి అయిపోయి, పశువుని బాదినట్టు బాదాడు.

ఆనాటి నుంచీ నోరు విప్పలేదు, నేను. శరీరం మాత్రం నాది కాదనుకున్నాను. ప్రతిరోజూ ఎందుకో ఒకందుకు చితక తన్నుతూనే ఉండేవారు.

నా ఒళ్లు మొండిదేరిపోయింది.

కన్నీళ్ళు ఇగురుచ్చుకుపోయాయి.

ఘటాప్రారబ్ధం అనుకున్నాను. అవస్థ అంతా బొందికే, ఆత్మకి చెందదు–ట.

అసలు మాలో ఆత్మ ఏనాడో చచ్చిపోయింది.

అందుకే, కొత్తగా వచ్చినవాడు ఏదైనా ఘర్షణపడి, దెబ్బలు తింటూంటే మేం నవ్వేవాళ్ళం. ప్రతిఫలంగా ఎప్పుడైనా ఓ బీడీముక్క దొరికేది! ఆ పెన్నిధి కోసం ఎన్ని అత్యాచారాలకైనా ఒడిగట్టే వాళ్ళం. ఇంకా నిజం చెప్పాలంటే – పశుప్రాయంగా ఒకరిమీద ఒకళ్ళం చాడీలు చెప్పి, తోటివారిని హింసలపాలు చేసి, కింకరుల మెహర్బానీ కోసం పాకులాడుతూ, ఆ క్రూరత్వమే ఆనందించే వాళ్ళం.

ఎంత తాపత్రయపడినా మా వంతు రేషను తప్పేది కాదు. రువ్వతో ఒంటి మీద దెబ్బ పడని రోజులేదు. చివరి రోజున కూడా లేవడం ఆలస్యం అయిందని మేకులున్న బూటు కాలితో డొక్కలో తన్ని లేపాడు, కింకరుడు. రెక్క పుచ్చుకుని, బస్తా లాగినట్లు లాగి నిలబెట్టి, రెండో చేత్తో గూబ పగలగొట్టాడు – తూగి పడిపోయేటట్టు. మరి కాస్సేపటికి ఇంకో యిద్దరు భటులు ప్రత్యక్షం అయి, ఆఫీసరు దగ్గిరకి తీసుకుపోయి, ఏవో కాగితాల మీద సంతకాలు చేయించుకొని, నా పాత పంచా, ముతక చొక్కా, ఆ దబ్బూ నా మొహాన కొట్టి పొమ్మన్నారు.

ఎక్కడికి పోను?

## - 2 -

**నే**ను గడసరిని కాను. లోకజ్ఞానం కలవాడ్నీ కాను. ఒట్టి పశుప్రాయుణ్ణి. పశువులాగే పెరిగినప్పుడు పశువునికాక మనిషిని ఎలాగ అవగలనూ?

ఒక్కొక్కప్పుడు నా చిన్నతనపు రోజులు స్మృతిపథాన పడి, ఇంకా బతికి ఉన్నందుకు నాలో నేనే ఆశ్చర్యపోతూ ఉంటాను. ఇప్పట్లో రోజులు మారతాయని, అప్పుడు కలలో కూడా అనుకో లేదు. చస్తే బావుణ్ణు అనిపించేది.

కాని బలవంతాన చావలేను కదా! అలా చావదల్చుకున్న వాడు నేరుగా చస్తే ఏ గొడవా ఉండదట. కాని, చచ్చే ప్రయత్నంలో పట్టుబడిపోతే మాత్రం ఏడేళ్ళు కారాగార వాసమూ, వెయ్యి రూపాయిల జరిమానాలూ – ఈ మధ్య ఏదో ప్రసక్తి వస్తే మా లాయరు చెప్పాడు. ఆ శిక్ష అనుభవించాక, ప్రపంచంలో బతుకుదాం అనే ఆశ తిరిగీ పుడుతుందా? ఒట్టిది! బతుకుమీదే చిరాకు పుట్టి, ఈ పాడులోకంలోంచి అవతలకి పోదాం అనుకున్నవాడిని. క్రిమినల్ ప్రోసీజర్ కోడు పుచ్చుకుని ఎందుకో ఇలాగ వేధించుకు తింటారు! పర్యవసానం ఏమిటీ అంటే – పరిస్థితుల ఒత్తిడి వల్ల పశుప్రాయుడుగా మారిన వాడు కాస్తా, బొత్తిగా పశువే అయి ఊరుకుంటాడు.

నేను అలాగ మారిపోయినవాడ్నే!

నా ఏడో యేట మా అమ్మ పోయింది. మా నాన్న – ఇరవై రూపాయిల కోంమటి గుమస్తా ఉద్యోగంమే చేసినా – అప్పుడు చవక రోజులు అవబట్టో, లేకపోతే మా నాన్నని చూసి మిగతా వాళ్ళు జాలిపడి సాయం చేస్తూ ఉండడంవల్లనో, కాకపోతే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# మనలో మనిషి



## అల్లం శేషగిరిరావు

నేను విశాఖపట్నం వెళ్ళినప్పుడు అల్లిపురంలో ఉన్న కాళీపట్నం రామారావు మేస్టారింట్లో సీతమ్మ తల్లి ఇచ్చిన టీ తాగుతూ తోటి రచయితలని కలిసేవాడిని. వారెవరూ నా సాటి రచయితలు కారు. నా కంటే పెద్ద రచయితలు. అందులో ఒకరు అల్లం శేషగిరిరావు. అది 198వ దశకం (దీనిని పాత్రికేయులు 1980 దశకంగా వ్యవహరిస్తూ ఉంటారు. యథా పాత్రికేయ ప్రయోగం, గ్రాహ్యం అనే సూత్రం తెలిసిన వాడినే అయినా ఇది 21వ శతాబ్దం అయినట్టుగా అది 198వ దశకం ఏమో అని చిన్న అనుమానం).

రామారావు మేష్టారు, "ఇదిగో ఇతగాడు అల్లం శేషగిరి రావ్. ఇది నేను అచ్చేసిన ఇతని పుస్తకం – ఆణిముత్యాలు. నువ్వొ కొనుక్కో" అన్నారు.

మనిషి చూస్తే ఎక్కడా రచయితలా లేడు. రైల్ ఇంజిన్ నడిపే వాడిలా మోటగా ఉన్నాడు. తర్వాత తెలిసింది రైల్వేస్‌లో పనిచేస్తాడుట. పిట్టలని వేటాడే పిట్టల దొరలా ఉన్నాడు. కథలు చదివాక తెలిసింది నిజంగా వేటాడుతాడని.

ఆ కథల్లో ఒక ఆణిముత్యం 'వరదు'.

రిటైర్ అయ్యాక అవసరం కొద్దీ ఉద్యోగం చేస్తూ ఆ కక్కుర్తిలో ఇతర్లకి హాని చేసే వాడి కథ అది. నేను వ్రాసిన ఒక కథలో ఒకరిని వరదుతో పోల్చాను. అంతే... నేను 1995లో విశాఖలో స్వంత ఇంట్లో స్థిరపడే సమయానికి, ఇద్దరం ఒకరినొకరం పరస్పరం అభిమానించు(పొగుడు)కునే స్థాయికి మా స్నేహం ఎదిగి పోయింది.

నా ఖరగ్పూర్ గురువు గీతం కాలేజిలో పదవీ విరమణ చేయటం వలన ఖాళీ ఏర్పడి నాకు ఓ పెద్ద ప్రొఫెసర్ గిరి, సాహిత్యంలో నా గురువు గురువు రావి శాస్త్రి మరణించటం వలన, అందులో ఒక ఖాళీ ఎర్పడి ఒక చిన్న రచయిత గిరి నాకు లభించటం వలన 1995 సెప్టెంబర్‌లో ద్వారకానగరం లోని మా స్వంత ఇంట్లో స్థిరపడ్డాను. మా ఇల్లు ఊరు మధ్య ఉండటంతో బెజవాడ రైల్ స్టేషన్ ప్లాట్ఫారంలా కలకల లాడుతూ ఉండసాగింది. నా స్నేహితులు విరసం వర్మ, చలసాని ప్రసాదు, కృష్ణాబాయి నన్ను ప్రేమతో విరసం సభలకి వక్తగానో, లేక చర్చలో పాల్గోమనో పిలవసాగారు.

అందులో ఒక చర్చ తుమ్మేటి రఘూత్తమరెడ్డి (ఇతనికి పేరు సరిగ్గా వ్రాసుకోవటం రాదు. ఇతను అల్లం రాజయ్యతో కలిసి మాఇంట్లో భోంచేస్తున్న సమయంలో అతని నోరు ఖాళీగా లేకపోవటం చూసి ఈ విషయం వివరించాను) వ్రాసిన 'పనిపిల్ల' కథ మీద పెట్టారు.

రచయిత ఎంత పెద్దవాడు, మనం ఎంత గౌరవంగా చర్చించాలి! కాని ఈ అల్లం శేషగిరిరావు ఉన్నాడే అతను చాలా ధైర్యశాలి. ఆపదతో చెలగాటం ఆడే స్వభావం ఉన్న వేటగాడు. తెలుగు హెమ్మింగ్వే. అతను అన్నాడు కదా – "ఏమిటి! కథానాయకుడికి భార్య కౌగిలి భుజంగ పరిష్వంగంలా ఉందా?... విడిగా వెళ్లి పడుక్కోవచ్చుగా... ఎవరు వద్దన్నారుట?" అన్నాడు.

ఆ మర్నాడు వర్మ మా ఇంటికి వచ్చి, "మనం విరసానికి సంబంధం లేని సంస్థ పెడదాము" అన్నాడు.

అంతే!

'మిత్రసాహితి' పెట్టేసాము.

దాని చిన్నా చితక మీటింగులు అన్నీ మా ఇంట్లోనే!

అప్పటికింకా మా ఆవిడ ఇతర్లు ఉన్నప్పుడు నన్ను విసుక్కోవటం మొదలు పెట్టలేదు. అందరికి కాఫీలు గట్రా ఇచ్చేది. పైగా సభ్యులు అంతా మనవాళ్ళే! కాళీపట్నం రామారావు, తుమ్మల దంపతులు, వర్మ, ఇవటూరి సురేశ్ (సాంబశివ రావు కొడుకు), చలసాని, బి.టి. రామానుజం, వరహాలు చెట్టి, అల్లం శేషగిరిరావు. మేము పిలిచే వాళ్ళు కాత్యాయిని విద్మహే, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, వివిన మూర్తి ఇత్యాదులు.

చర్చించే విషయాలు రావిశాస్త్రి కథలు, పినాకపాణి వంతె

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కవన శర్మ

## రచనాభిమానులకు

'రచన' - 2016, నవంబరు సంచికతో పాతికేళ్ల ప్రస్థానం పూర్తవుతుంది.
ఈ పాతికేళ్ల ప్రయాణంలో 'రచన' సజావుగా నడక నేర్చిందా?
పాఠకుల అభిరుచులకి తగినట్లుగా రూపాంతరం చెందిందా?
కేవలం స్వీయాభిరుచులకే పరిమితమైందా?
రచయితలపట్ల, చందాదారులపట్ల, శ్రేయోభిలాషులపట్ల సజావుగా మెలగగలిగిందా?
నూతన రచయితలను ప్రోత్సహించే క్రమంలో ప్రమాణాలకు తిలోదకాలిచ్చిందా?
1995లో ఒక పాఠకుడన్నట్లు పాత పత్రికల నుంచి పునర్ముద్రణలు ఎక్కువైనాయా?
అనేకమంది సాహితీ స్మరణీయుల సంస్మరణ సంచికల ప్రచురణ సబబు కాదా?
'రచన' 25వ సంవత్సరంలో ప్రవేశించినప్పటినుంచీ
మా మదిని తొలుస్తున్న ప్రశ్నలలో ఇవి కొన్ని మాత్రమే!
వీటికి సమాధానాలు మాకు మేము చెప్పుకోవడం కంటే
రచనాభిమానుల నుంచి జవాబులు పొందడమే ఉచితమన్నది మా అభిప్రాయం!
మరి మీరేమంటారో వినాలని ఉంది!

- సంపాదకుడు

వచ్చే సంచికలో ప్రారంభం!

**బీనాదేవి**

సరికొత్త

సీరియల్ నవల

**మనస్సాక్షి**


భయం బలమైనదీ, సహజమైనదీనూ!
భయానికి లోనుకావడంలో ఆశ్చర్యం లేదు.
భయం ఉందని అంగీకరించేవారు అరుదుగా కనిపిస్తారు.
తెలుసుకున్న వారు మాత్రమే అతీతులు కాగలరు!

ఆనాటి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథ • అంగటి ఒజ్జి బామ్మతో...

ఉద్యోగ ప్రయత్నం మీద హైదరాబాదు వెళ్లి ఏ ఉద్యోగం రాక, వచ్చిన ఉద్యోగమేదీ నచ్చక, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి కాళ్లరిగి, విసిగి వేసారి ఏణ్ణర్థం తరువాత మా ఊరు వచ్చేశాను.

కాస్త విశ్రాంతి తీసుకొని ఊళ్లో ఉన్న స్నేహితుల కలుసుకొని వద్దామని బయలుదేరాను. మొట్టమొదట మొన్నటి దాకా మేము అద్దెకున్న ఇంటివాళ్లను కాస్త పలకరించి పోదామని వాళ్ల ఇంటికి వెళ్లేటప్పటికి వీధిలో 'సిన్హా, ప్రైవేటు డిటెక్టివ్' అన్న బోర్డు కనపడింది.

ఈ ఇంటి వాళ్లు ఇల్లంతా అద్దెకిచ్చి ఏదేనా ఊరు వెళ్లిపోయారా, లేక వెనుక భాగంలో ఉంటున్నారా?... అన్న సందేహం కలిగింది.

ఏది ఏమైనా ఈ సిన్హాగారినే కాస్త కనుక్కుంటే సరిపోతుందని లోనికి వెళ్లాను.

కళకళ లాడుతూ ఆఫీసు నీటుగా, చూడముచ్చటగా ఉంది. టేబులు అందంగా సర్ది ఉంది. ఒక మూల ఆష్ట్రే నిండుకూ సిగరెట్టు ముక్కలూ, టేబులుపై తెరిచి ఉన్న పుస్తకాన్ని ఏకాగ్రతతో చూస్తూన్నట్టు ఒక భారీ విగ్రహం రివాల్వింగ్ కుర్చీలో కనపడింది.

బహుశా ఈయనే సిన్హాగారు కావచ్చు.

హైరోడ్ క్రాపూ, ట్వీడ్ సూటూ, రేబాన్ కళ్లజోడూ, పెదిమల మధ్య సిగరెట్టూ... అన్నీ డిటెక్టివ్ కథల్లో వచ్చే డిటెక్టివ్ ఆకారానికి సరిపోతున్నాయి.

నెమ్మదిగా, "సార్!" అన్నా ఒక్కమారు గొంతుక సవరించుకొని.

ఒక్కసారి తల ఎత్తి కుర్చీకేసి కూర్చోమని సంజ్ఞచేసి, మళ్లీ తన పనిలో మునిగిపోదామనుకొన్న వాడల్లా ఏదో జ్ఞాపకం వచ్చినట్టు నాకేసి తీవ్రంగా చూసి, "ఏరోయ్! ఆనంద్! ఎప్పుడొచ్చావ్? ఏమిటీ కథ?" అన్నాడు బొజ్జింక మీసాల లాంటి మీసాలను మెలేస్తూ.

ఎవరబ్బా ఆయన? ఎక్కడా చూసిన గుర్తు లేదే! ఏదో చాలా చాలా గొప్పవాళ్లు అయితే తప్ప, కనపడినవాడినల్లా పట్టుకొని 'ఒరేయ్' అని అనరు కాబట్టీ, ఈయన అన్నాడు కాబట్టీ గొప్పవాడేనని సరిపెట్టుకొని, అంత గొప్పవాడూ నన్నెరిగున్నందుకు లోపల్లోపలే చాలా సంతోషించి, "ఈ వేళే సార్, ఉదయం" అన్నా.

"హారినీ! నేనురా... గుర్తుపట్టలే?" అన్నారు ఆయన కళ్లజోడు తీసి.

వట్టుస్మండీ!

నా కళ్లని నేనే నమ్మలేక పోయానంటే నమ్మండి.

ఒక్కసారి కళ్లు నలుపుకొని చూశాను.

'హారి హారి, వీడా! అనవసరంగా సార్ అనేశానే... పాపం శమించుగాక!

'వీడు మా నరసింహంగాడు కదూ? ఏం మార్పు? గొంగళీ పురుగు సీతాకోక చిలుకైనట్లు దువ్వని క్రాపూ, నలిగిన బట్టలతో తిరుగుతూ ఉండే వీడు ఒక్కసారిగా ఎలా మారిపోయాడు!?'

కాస్త కుదుటబడి హాశ్చర్యాన్నుంచి తేరుకొన్నాక, "ఏం రోయ్? ఏమిటీ గిరాకీ! ఈ డిటెక్టివ్ దగ్గర ఏమైనా అసిస్టెంటుగా ఉన్నావా ఏమిటి? వ్వాట్ మిస్టర్ వాట్సన్?" అన్నా.

"నో నో... వాట్సనేమిటి? మనం అస్సలు షెర్లాక్ హోమ్స్ అయితే, మనమే డిటెక్టివ్ సిన్హా" అన్నాడు.

"నువ్వు నరసింహానివి కాదురా మరీ? సిన్హా ఎల్లా అయ్యేవు?" అన్నా.

"దాందేముంది? మన పేరులో ఉన్న నరుణ్ని ఓ మూలకి నెట్టి, సింహాన్ని సిన్హాగా చేశామన్న మాట. వెరీ సింపుల్ మైడియర్ వాట్సన్" అన్నాడు అదిరిపోయేలా టేబుల్ మీద కొడుతూ.

'ఏడవలేకపోయావ్! సింహాన్ని ఓ ప్రక్కకి నెట్టి, నరుణ్ని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కాశీభట్ల బ్రహ్మానందం

బాపిస్టుల కోసం
బాపిస్టుల సహకారంతో
బాపిస్టు తయారించిన

బాపు
ఉత్తర రచన

## తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- ✪ అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ✪ ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- ✪ అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020